


గుంటూరు వార్త

# పదవుల్లో బీసీలకు సింహభాగం



## సామాజికంగా అండగా, తోడుగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం-
## - వచ్చే ఎన్నికల్లో మారీచకులకు,మంచితనానికి పోటీ

**- విజయవాడలో జయహో బీసీ మహాసభలో సీఎం జగన్ ఉద్వేగభరిత ప్రసంగం**

విజయవాడ,డిసెంబర్7, ప్రభాతవార్తప్రతినిధి: బీసీలకు రాజ్యాధికారం గత ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యతను ఇవ్వలేదని, తమ ప్రభుత్వం వారికి అన్ని విధాలుగాను అండగా ఉండటమే కాకుండా సామాజిక న్యాయాన్ని అందిస్తోందని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.బుధవారం విజయవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం ఆధ్వర్యంలో బీసీ జయహో మహాసభ జరిగింది.అనుహ్యాంగా బీసీ వర్గాలకు చెందిన అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు,నామిటేడ్ పదవుల బాధ్యులతోను,బిసి వర్గాలకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సభ పోటెత్తింది.అదరహో అనే రీతిలో జరిగిన జయహో బీసీ మహాసభలో సీఎం జగన్మోహనరెడ్డి ఉద్వేగభరిత ప్రసంగం చేస్తూ బీసీలంటే అణచివేత వర్గాలని గత ప్రభుత్వాలు భావించాయన్నారు.తోకలు కత్తిరిస్తాం అంటూ బీసీలను గత ప్రభుత్వ నేత బెదిరించిన ఘటనలు, ఎవ్వరు ఎస్సీలు లాగా పుట్టాలని కోరుకోరంటూ హీనంగా మాట్లాడిన చంద్రబాబు వ్యాఖ్యలు ఎన్నటికి మరిచిపోలేమన్నారు.టీడీపీ హయంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు.

వివరాలు మెయిన్‌లో



బుధవారం విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి

# 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణం వేగవంతం

## -వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ ఆదేశం

గుంటూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో 'నవరత్నాలు' పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలువేగవంతం చేసేందుకు స్పెషల్ ఆఫీస్లు, హౌసింగ్ శాఖాధికారులు లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత






భవనాల నిర్మాణం, పాఠశాలలో నాడు-నేడుపనులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సబ్‌కలెక్టర్, ఆర్డీఒ , మునిసిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహాశీల్దార్లు, ఎంపిడిఓలో, పంచాయతీ హౌసింగ్, ఎంఇఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులతోమాట్లాడి, లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు, స్వయం సహాయక సంఘాల గ్రూపుసభ్యులకు ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన రుణాలు అందించేలా డిఆర్డీఏ , మెప్మా శాఖల అధికారులను సమన్వయం చేసుకోవాలన్నారు. సిఎంఏవై గ్రామీణ పథకం కింద జిల్లాలో చేపడుతున్న 4600 ఇళ్లను రిజిస్టర్ చేసి, జియోట్యాగింగ్ చేపట్టి గ్రౌడింగ్ చేయాలన్నారు.. ఆర్‌బికెల్లో ధాన్యం సేకరణకు గన్నీ బ్యాతులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి మోహన్‌రావు, హౌసింగ్ పీడీ సాయినాధ కుమార్, డిఆర్డీఏ పడీ హరిహరనాద్, మెప్మాపీడీ వెంకట నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, డిఇఒ శైలజ, జిల్లా సహకారశాఖ అధికారి వీరాచారి, సిపిఒ శేషశ్రీ, ఐసిడిఎస్ పీడీ మనోరంజలి, ఎంటిఎంసి కమిషనర్ శారద తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహణ మరువలేని అనుభూతి

గుంటూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి: త్రివిధ దళాలు ప్రాణాలు ఫణంగా పెట్టి దేశం కోసం ప్రాణాలరిస్తున్నారని, వారి త్యాగాలను స్మరిస్తూ సాయుధ దళాల పతాక దినోత్సవం






జరుపుకోవటం మరువలేని అనుభూతి అని జిల్లా సైనిక బోర్డు ఛైర్మన్ , జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ ఆవరణలోజరిగిన సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమలో తొలుత జిల్లా కలెక్టర్, జెసి వార మెమోరియల్ స్థూపం వద్ద పూలగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.అనంతరం మాజీ సైనికుల వారి కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన సభలోకలెక్టర్ మాట్లాడారు.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 23 మందికి ఇవాళ ఇంటి పట్టాలను అందివ్వటం జరిగిందన్నారు. పట్టాలు ఇవ్వటం ఒక బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమకు తోచిన విధంగా సైనిక కుటుంబాల



సంక్షేమానికి విరాళాలు అందివ్వాలని పిలుపునిచ్చారు. ఈసందరభ్ంగా తన వంతుగా రూ.10వేలు విరాళం అందించటం జరిగిందన్నారు. ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్ కమాండెంట్ కర్నల్ జయకుమార్, రిటైర్డ్ జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి మేజర్ విఆర్‌కే చారి, జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్.గుణశీల , డిప్యూటీ కలెక్టర్లు సాయిశ్రీ, మోవిడి వాణి, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, తూర్పు మండల తహాశీల్దార్ రిజ్వాన్, మాజీ సైనికులు, సైనికుల కుటుంబ సభయలు, సైనిక వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.




బుధవారం గుంటూరులో బ్యాంకర్ల త్రైమాసిక సమావేశంలో జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2023-24 బుక్‌లెట్‌ను విడుదల చేసిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి . చిత్రంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ కుందన్‌లాల్, ఆర్‌బిఐ మేనేజర్ పిఎం పూర్ణిమ, నాబార్డు ఏజీఎం కేఆర్‌డి కార్తీక్, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ తారకేశ్వరరావు, సిజీజీబి ఛైర్మన్ కామేశ్వరరావు, డిఆర్డీఏ , మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకట నారాయణ, వ్యవసాయ శాఖ, జేడీ వెంకటేశ్వర్లు, హ్యాండ్ లూమ్స్ అసిస్టెట్ డైరెక్టర్ వనజ, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ (గుంటూరు- ప్రభాతవార్త ప్రతినిధి)

# ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన లక్ష్యాలను నూరుశాతం పూర్తయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత అన్ని మండలాల మండలస్థాయి అధికారులదేనని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కార్యాలయం నుంచి బుధవారం అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు చేశారు. ఇంటి



నిర్మాణాలు నూరుశాతం పూర్తయ్యే విధంగా అధికారులు లబ్దిదారులను చైతన్యపరచి పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజలనుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు సాధ్యాసాధ్యాలను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. రీ సర్వే జరుగుతున్న మండలాల్లో సర్వేను పక్కా పారదర్శకంగా ఉండే విధంగా చూడాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు సూచించిన విధంగా ప్రతి సచివాలయానికి కేటాయించిన నిధులను సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల స్థాయి అధికారిని ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అడిగి తెలుసుకొన్నారు. తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, పొన్నూరు, చేబ్రోలు తహాశీల్దార్ కార్యాలయాల సూపరింటెండెంట్ నలబోట్ల వాసు, ప్రణతి పాల్గొన్నారు.

# చదువుకోసం రోడ్డెక్కిన విద్యార్థులు

## 8కి.మీ.లు నడిచివెళ్లి వినతిపత్రం - 15 రోజుల్లో రెండుమార్లు ఆందోళన

**గురజాల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పాఠశాలలో దాదాపు 160 మంది దాకా విద్యార్థులం ఉన్నాం.. మాకు చదువు చెప్పేందుకు ఉపాధ్యాయుల కొరత ఉంది.. ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదిహేను రోజుల్లో రెండుమార్లు రోడ్డెక్కారు..మండలంలోని మాడుగుల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 160 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి ఇరువురు ఉపాధ్యాయులు మాత్రమే పాఠాలను బోధిస్తున్నారు. దీంతో తమకు ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని గత నెల 27వ తేదీన ఆ పాఠశాల విద్యార్థులు గురజాల పట్టణానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఇది జరిగిన కొద్ది రోజులకే ఈ స్కూల్ ప్రధానోపాధ్యాయుడ్ని సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ పాఠశాల విద్యార్థులు మరోమారు రోడ్డెక్కారు. బుధవారం గ్రామం నుంచి కాలినడకన 8 కి.మీ.ల మేర నడిచివచ్చి పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ తమ నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ దానియేలుకు వినతిపత్రం అందించారు. కాగా ఈ విద్యార్థులకు టీడీపీ నేతలు సంఫీుబావంగా నిలిచారు. దీంతో అక్కడే ఉన్న వైసీపీ, టీడీపీ నేతల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న సీఐ ప్రభాకర్ అక్కడకు చేరుకొని ఆందోళనలను నిర్వహించి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు నచ్చజెప్పారు. అనంతరం వారిని ప్రైవేటు స్కూల్ బస్సులో గ్రామానికి పంపారు. వైసీపీ, టీడీపీ నేతలను సముదాయించారు.





# సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలి

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** మన నిడుబ్రోలు రైల్వే స్టేషన్ అనేక సమస్యలతో సతమతమవుతోందని, సమస్యల పరిష్కారానికి అందరం ఐకమత్యంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా



అన్నారు. పొన్నూరు నుంచి నెల్లూరు వరకు మధ్యలో ఉన్నటువంటి ఎన్నో రైల్వే స్టేషన్లు అభివృద్ధి పనులతో కళకళలాడుతున్నప్పటికీ నిడుబ్రోలు మాత్రం ఆ వైపుగా అడుగులు వేయడం లేదన్నారు. నిడుబ్రోలు రైల్వే స్టేషన్లో సూపర్ ఫాస్ట్ రైళ్ళు స్టాపింగ్ కోసం, మౌళిక వసతుల కోసం ఎన్నో ఏళ్ళ నుంచి వివిధ రకాలుగా ఆందోళనలు, నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతుందన్నారు. ఈ నెల 22వ తేదీన రైల్వే జీఎం సందర్శన నిమిత్తం నిడుబ్రోలుకు వస్తున్న నేపథ్యంలో మనం అందరం కలిసి వినతిపత్రం అందించడం, సమస్యలను వివరిద్దామని యాసిన్‌బాబా వివరించారు. సమస్యల పరిష్కారానికి పోస్టుకార్డుల ఉద్యమం ఒకవైపు కొనసాగుతూనే ఉందన్నారు. అన్ని సంఘాల వారు, సంస్థలవారు ఈ ఉద్యమంలో పాల్గొని మన బాధలను వినిపించాలని యాసిన్‌బాబా కోరారు. బుధవారం జరిగిన పోస్టుకార్డుల ఉద్యమంలో లయన్స్ ఫ్రెండ్లీ వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ, కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయుడు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సదస్సుకు తరలి వెళ్ళిన నాయకులు

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం నిర్వహించిన బీసీ మహాసదస్సుకు పొన్నూరు నుంచి బీసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్ళారు. స్థానిక వైకాపా పార్టీ



కార్యాలయం వద్ద నుంచి ఆర్టీసి బస్సు ఉదయం బయలుదేరి వెళ్లింది. ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ బీసి నాయకుడు దాసరి నారాయణరావు వివిధ గ్రామాల నుంచి బీసీ నాయకులను తరలించారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకటేశ్వరరావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, కందుల వెంకట సుబ్బారావు, కొల్లేరు శ్రీనివాసరావు, ముద్రబోయిన తిరుపతయ్య, రుద్రపాటి ఆదిశేషు, వేల్పూరి శివశంకర్, స్టేట్ నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఉప్పుమావులూరి నాగలక్ష్మి తదితరులు వెళ్ళారు.

# ఇంటి నిర్మాణానికి ఉచితంగా రూ.5లక్షలు ఇవ్వాలి

## - సిపిఐ నాయకుల డిమాండ్

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేదవానికి ఒక సెంటు స్థలం ఇవ్వడంతోపాటు, పక్కా ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచారని సిపిఐ పార్టీ నాయకులు అన్నారు. జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.



ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అందజేస్తున్న రూ.1.80లక్షలు ఏ మాత్రము సరిపోవడం లేదని, ప్రతి లబ్ధిదారునికి రూ.5లక్షలు ఉచితంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల్లో త్రాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ సౌకర్యం, రోడ్లు, చెత్త తరలింపు తదితర మౌళిక సౌకర్యాలను కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు, రెంటాల కుమారి, జి.సునీత, సిహెచ్ విజయలక్ష్మి, ఎం.భాగ్యమ్మ, ఎస్.నాగిని, ఆర్.సుగుణ, ఆర్.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులో పర్యటించిన జపాన్ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** ప్రజలు క్రిమి సంహారక మందులు వినియోగించని కూరగాయలు తినేందుకే మక్కువ చూపుతున్నారని, ముఖ్యంగా కూరగాయలపై రసాయనాల అవవేషాలుంటున్న నేపథ్యంలో ప్రజలకు తక్కువ రసాయనాలతో కూరగాయలను అందిస్తున్న కసుకర్రు గ్రామ రైతులు ముందు వరుసలో ఉన్నారని అందుకే నేడు వంకాయ సాగులో మెలకువల



ను తెలుసుకొనేందుకు జపాన్ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటించి వివరాలను తెలుసుకొన్నారు. తమలపాకు, వంకాయ సాగులో చింతలపూడి, కసుకర్రు గ్రామాల రైతులు సాగిస్తున్న ప్రగతి నేడు అంతర్జాతీయ ఖ్యాతిని సాధించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం జపాన్ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటించిన సందర్భంలో రైతులు పంటలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భారత్ సెర్టిస్ సంస్థ ప్రతినిధులు ఇండియా మేనేజర్ ఒగేష్‌సింగ్ రానా, డిప్యూటీ జనరల్ మేనేజర్ రవిబాబు, రీజియన్ మేనేజర్ రవీంధ్ర శ్రీనివాస్, మేనేజర్లు సోమరౌతు వీరశేఖరరావు, భూపాల్‌రెడ్డిలతో కలిసి జపాన్ బృందం పర్యటించారు. వంకాయ సాగులో మెళకువలను, పంటకు వాడే క్రిమి సంహారక మందులను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పసుపులేటి శంకర్, నాగిశెట్టి మల్లికార్జున, పక్కెల శ్రీను, తన్నీరు పున్నారావు, నాగిశెట్టి సాంబయ్య, కమ్మెల అంకమ్మపాల్గొన్నారు.

# పౌరాణిక కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం 26వ వార్షికోత్సవాలు

**గుంటూరు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరం వేదిక పౌరాణిక కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లక శ్రీనివాసరావు కార్యవర్గం ఆధ్వర్యంలో సంఘ 26వ వార్షికోత్సవాలు డిసెంబర్10,11తేదీల్లో నిర్వహిస్తున్నట్లు విజ్ఞానమందిర ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో తెలిపారు. వివరాల్లోకి వెళితే 10వ తేది శనివారం సాయంత్రం కార్యక్రమాన్ని డాక్టర్ ఎం.ఫర్నికుమార్ పాతసినిమా పాటలతో ప్రారంభించి శ్రీ



రామాంజనేయ యుద్ధంలోని యుద్ధఘట్టం,భవాని ఘట్టం,శ్రీకృష్ణరాయభారం లోని సెంట్రల్‌సీను, సత్యహరిశ్చంద్రలోని వారణాసి ఘట్టం నుండి ప్రదర్శితమవుతాయన్నారు. ఆదివారం తొలుత భవానిసీను,మయసభ దుర్యోదన ఏకపాత్రాభినయం,సత్యహరిశ్చంద్ర పూర్తినాటకం ప్రదర్శిస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు అతిధులుగా పాలొ ్గంటారన్నారు. కళాకారులు,నాటకాభిమానులు,ప్రేక్షకులు ఈ ఉచిత పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలను తిలకించి కళాకారులను,నిర్వాహకులను ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో సంస్థ అధ్యక్షులు నల్లక శ్రీనివాసరావు,గౌరవాధ్యక్షులు చెన్నుపాటి కృష్ణారావు,ఆర్గనైజింగ్ సనిశెట్టి సాంబశివరావు, కె.వెంకటేశ్వరరావు,జనార్ధనరావు,మీరావలి,దారిసి శ్రీనివాసరావు,బండి శ్రీకాంత్,చిన్నగురు,తన్నీరు ధనరావు పాల్గొని గోడపత్రికను ఆవిష్కరించారు.

# కథ భాషకంటే ప్రాచీనమైంది.

## --ప్రముఖ నాటక రచయిత మల్లెల శ్రీనివాసరావు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** కథ భాషకంటే ప్రాచీనమైందని ప్రముఖ నాటక రచయిత మల్లెల శ్రీనివాసరావు అన్నారు. కథ ఎప్పుడు పుట్టిందంటే ఎవరూ చెప్పలేరని,కానీ కథ మనిషితో పాటు పుట్టిందని చెప్పారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బిఈడి కళాశాల్లో ఏర్పాటుచేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో అభ్యుదయ సాహిత్యవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై బుధవారం సాయంత్రం "కథ చెప్పండి"అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అరసం జిల్లా కార్యవర్గ సభ్యులు,యువ న్యాయవాది బుల్లా రవిబాబు మల్లెల శ్రీనివాసరావు,అనిల్‌కుమార్‌లను వేదికపైకి ఆహ్వానించారు. శ్రీవేంకటేశ్వర బాలకుటీర్,యాస్మిక్ కిడ్ ్స స్కూల్,భాష్యం,సెంట్రల్ స్కూల్,తదితర స్కూళ్ళ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# చీటింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలి

**బాపట్లరూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:** చీటింగ్‌కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం జిల్లా పోలీసు అధికారులతో చీటింగ్ కేసులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల,చీరాల



సబ్‌డివిజన్ పరిదిలో ఉన్న దర్యాప్తులో ఉన్న చీటింగ్ కేసులు,2021 నుంచి దీర్ఘకాలికంగా పెడ్డింగ్‌లో ఉన్న కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు. చీటింగ్ కేసులకు సంభందించిన ప్రతి ఫైల్‌నుఅయన స ్వయంగా క్షుణంగా పరిశీలించి సదరు కేసులలో పోలీసు అధికారుల దర్యాప్తు చేసిన విదానాన్ని పరిశీలించారు. అ కేసులు పెడ్డింగ్ లో ఉండటానికి గల కారణాలు తెలుసుకుని సదరు కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను ,దర్యాప్తు అధికారులకు వివరించారు,చీటింగ్‌కేసులలో వృత్తి నైపుణ్యంతో పాటు సాంకేతికత పరిజా ్ఞనాన్ని ఉపయోగించుకుని దర్యాప్తు సాగించి వీలైనంత త్వరగా చార్జ్‌షీట్ దాఖలు చేయ్యాలని అధికారులనుఅదేశించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవరించే అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో పొగ మంచు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిరోదించడానికి రహదారులపై ఏర్పాటు చేసిన స్టాపర్స్,రేడియం స్టిక్కర్లు అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్స్‌లను ప్రతి రోజు రాత్రి 10 గంటల తర్వాత తొలగించి మరుసటిరోజు ఉదయం తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిసిఆర్‌బి డిఎస్పి జి.లక్ష్మయ్య,చీరాల డిఎస్పి పి.శ్రీకాంత్,బాపట్ల డిఎస్పి ఆతిన శ్రీనివాసరావు,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ ఎం.మురళీకృష్ణ,చీరాల బాపట్లసబ్ డివిజన్ పరిదిలోని ఇన్స్‌పెక్టర్‌లు,ఎస్ఐలు,తదితరులు పాల్గొన్నారు.

# బీసిలకు రాజ్యాధికారం కల్పించిన పార్టీ తెదేపా

**బావట్ల, డిసెంబర్7, ప్రభాతవార్త:** బీసీలకు రాజ్యాధికారం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు ఎంఎస్‌రాజు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు ఎంఎస్‌రాజు మాట్లాడుతూ వైసిపి



ప్రభుత్వంలో బీసిలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వారిని కేవలం ఓటు బ్యాంకు గా చూస్తూ నామమాత్రపు పదవులకు పరిమితం చేశారన్నారు. బీసిలకు అన్యాయం చేసిన వైసిపి పార్టీకి జయహో బీసి సభ పెట్టుకునే అర్హత లేదన్నారు. బీసి నాయకులు అ పార్టీకి బానిసత ్వం చేయడం సిగ్గుచేటన్నారు. కేవలం తన రాజకీయ అవసరాల కోసం బీసిలను పావులుగా వాడుకొంటూ ఆర్ కృష్ణయ్య పదవులు పొంది అస్తులు కూడగ్టుకున్నాడన్నారు. ఇటివల శాసన సభ్యునిగా చేసి ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా గౌరవించిన పార్టీ తెలుగుదేశం అని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటించినప్పుడు ప్రజలు నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రాంతాల వారిగా విభజించి వారి సమాజిక వర్గం సామంతులుగా పెట్టి అడ్డగోలుగా దోచుకుంటున్నాడన్నారు. బీసి మంత్రులు కార్పోరేషన్ చైర్మన్‌లనుడమ్మీలుగా మారిపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడ ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్‌బాబు, బాపట్లపార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్‌బాబు,కోడూరిఅఖిల్,తానికొండ దయాబాబు,పల్లం సరోజిని,మద్దాల ముసలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

**కర్లపాలెం, డిసెంబర్7, ప్రభాతవార్త:** మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని ఎపిఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిదిలోని బుద్దాం పంచాయితిలో లింగ వివక్షత గ్రామ అధ్వర్యంలో వైఎస్ఆర్ క్రాంతి పదకం సౌజన్యంతో అవగాహన



కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరిగే అత్యాచారాలు,హింస కార్యక్రమాలు మహిళల పట్ల అసమానత చిన్న చూపు ఇటువంటి వివక్షతను విభేదించుట పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అడపిల్లల పై అత్యాచారలు లింగ వివక్షత బాలికలపై అక్రమ రవాణా బాలికలపై లైంగిక వేధింపులు అరికట్టాలంటే మహిళా సంఘాలు పెద్ద ఎత్తున అవగాహన ఉద్యమం చెపట్టాలన్నారు. సమాన హక్కులు పొందేలా చూడాలన్నారు. ఇది ప్రతి పౌరుని బాధ్యత అని వివరించారు. తర్వాత మహిళలు అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిసి కోటేశ్వరరావు,వివోఎ శ్రీలక్ష్మి ,సిఆర్పీలు మహిళా సంఘాలు,పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు విశ్రాంత ఏసీ లా కళాశాల ప్రిన్సిపాల్ లాం రాయల్ జోసెఫ్ శేఖర్‌బాబు

**గుంటూరు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

ఆంధ్ర క్రైస్తవ న్యాయకళాశాల ప్రిన్సిపాల్ గా దశాబ్దకాలం పైగా విస్తృత విద్యా ్యసేవలు అందించిన దివంగత లాం రాయల్ జోసెఫ్ శేఖర్‌బాబు చిరస్మరణీయుడని ఆంధ్రక్రైస్తవ లా కళాశాల ప్రిన్సిపాల్ అమర్తలూరి గురవయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్‌సెంటర్‌లోని వెస్ట్ ప్యారిష్ చర్చి సమావేశ మందిరంలో శేఖర్‌బాబు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రక్రైస్తవ లా కళాశాల ప్రిన్సిపాల్ గురవయ్య మాట్లాడుతూ శేఖర్‌బాబు కళాశాల ప్రిన్సిపాల్‌గా విస్తృత సేవలను అందించారని



పేర్కొన్నారు. కళాశాల విద్యాభివృద్ధిలో దిశా నిర్ధేశం చేశారన్నారు. ఎందరో లా విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచి సూ ్ఫర్తిదాయకమయ్యారని కీర్తించారు. శేఖర్‌బాబు సతీమణి సీనియర్ అడ్వకేట్ బిందుమాధవి,బంధువులు సంస్మరణ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఈ జ్ఞాపకార్థిక కూడికలో ఏసి లా కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందితోపాటు జ్యూడిషియల్ ఆఫీసర్స్,విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులు,పలువురు న్యాయమూర్తులు,న్యాయవాదులు నగరానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై శేఖర్‌బాబుతో తమకున ్న అనుబంధాన్ని వారి ప్రసంగాల్లో జ్ఞాపకం చేసుకున్నారు. కార్యక్రమం మొత్తం కూడా క్రమంగా జరిగింది. వెస్ట్ ప్యారిస్ చర్చి ప్రధాన సంఘ కాపరి చేబ్రోలు రవికుమార్ ప్రార్ధన క్రమాన్ని నడిపించారు.

# నిర్మాణరంగం అభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు

**గుంటూరు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** ఉస్మాన్ నగర్ వద్ద అపర్ణ సైబర్‌స్టార్, అపర్ణ సైబర్ షైన్,అపర్ణ సైబర్ హైట్స్ అంటూ 15కు పైగా ఎకరాల స్థలంలో నూతన ప్రాజెక్టులు రానున్నాయి. నిర్మాణరంగం అభివృద్ధితోనే మరింతగా ఉపాధి అవకాశాలు సంస్థ డైరెక్టర్ ఎమ్ఎస్ రెడ్డి తెలిపారు. దీనితో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవంతంగా ఏడు రెసిడెన్షియల్ ప్రాజెక్టులను ప్రారంభించినట్లయిందని అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డి పేర్కొన్నారు.

# కాపునాడు తుళ్లూరు అధ్యక్షుడిగా పాలకాయల సురేష్ నియామకం

**తుళ్లూరు, డిసెంబర్7, ప్రభాతవార్త:** కాపునాడు తుళ్లూరు మండల అధ్యక్షుడిగా ఐనవోలు గ్రామానికి చెందిన పాలకాయల సురేష్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి రంగారావు తెలిపారు. బుధవారం ఐనవోలు గ్రామంలో కాపు సామాజిక వర్గ కుటుంబాలను కాపు సంఘ నేతలు ఇంటింటికి వెళ్లి కలిసారు. ఈ సందర్భంగా కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి రంగారావు మాట్లాడుతూ తాడికొండ నియోజవర్గ పరిధలో కాపునాడు



సంఘం బలోపేతంలో భాగంగా నూతన కమిటీలు వేస్తున్నట్టు పేర్కొన్నారు. తొలుత తుళ్లూరు మండల కాపునాడు అధ్యక్షుడిగా పాలకాయల సురేష్, ఐనవోలు గ్రామ కాపునాడు అధ్యక్షుడిగా అడపాల హరిబాబు నియమించినట్టు పేర్కొన్నారు. కమిటీలు ప్రతి గ్రామంలోని కాపు సోదరుల సమస్యలను తెలుసుకుని నా దృష్టికి తీసుకొస్తే నూరు శాతం పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాదె నాగేశ్వరరావు, పాలకాయల గోపాలరావు, పాలకాయల శ్రీనివాస్, పాలకాయల అర్జున్‌రావు, వెంకటపాలెం గ్రామ అధ్యక్షుడు తిరుపతి వెంకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకనామిక్స్‌లో పిహెచ్‌డి ప్రదానం

**ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయం, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో యాన్ ఎవలూ ్యషన్ ఆఫ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం అండ్ డిటెర్మినేషన్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఎ కంపారేటివ్ స్టడీ అనే అంశంపై పరిశోధన చేసినందుకు వి.నాగ సత్యనారాయణ కు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. సత్యనారాయణకు పరిశోధనలో పర్యవేక్షకునిగా డాక్టర్ ఎం.రాజశేఖర్‌బాబు వ్యవహరించారు.



# యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిన ఇరాన్ మహిళల పోరాటం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** హిజాబ్‌దారణకు వ్యతిరేకంగా మూడునెలలుగా ఇరాన్ మహిళలు చేస్తున్న పోరాటం అద్వితీయమైందని ఆ దేశాన్ని కుదిపివేయటంతోపాటు అది యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందని అవగాహన సంస్థ మహిళా విభాగం సభ్యులు అభిప్రాయపడ్డారు. అవగాహన సంస్థ కార్యాలయంలో ఇరాన్ మహిళల నైతిక విజయంపై హర్షం ప్రకటిస్తూ సమావేశం జరిగింది. సమావేశంలో రచయిత్రి ఎవికె సుజాత మాట్లాడుతూ కరడుగట్టిన చాందసవాద నిబంధనలకు విరుద్ధంగా ఇరానీ మహిళల నేతృత్వంలో



సాగుతున్న ఉద్యమంలో కీలకవిజయం సాధించడం గొప్ప విషయమన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఇరాన్ మహిళల ఉద్యమంపై మాధ్యమాల్లో లోతైన చర్చలు,విశ్లేషణలు జరిగాయని మొత్తం మీద ఇరాన్ మహిళల నైతిక విజయం అనేక దేశాల మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. సమావేశంలో మహిళా నాయకురాలు మాధవి,అవగాహన మహిళా సభ్యులు రాజ్యలక్ష్మి,కమలకుమారి,లావణ్య తదితరులు ప్రసంగించారు.

# నగరపాలక సంస్థ ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

**గుంటూరు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ది ఆంధ్ర రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు బుధవారం శాసనమండలి సభ్యులు,వైసీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ మన భారతదేశం యొక్క రాజ్యాంగ నిర్మాత,పేద,పీడిత,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,కార్మిక నాయకుడు,ప్రజా నాయకుడైన స ్వర్గీయ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్



విగ్రహాన్ని నగరపాలక సంస్థ ఆవరణలో ఏర్పాటుచేసేందుకు అధికార యంత్రాంగం,నగరపాలక సంస్థ పాలకవర్గం తమ విశేషాధికారాన్ని ఉపయోగించి తగు సూచనలు,ఆదేశాలు జారీ చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. మన రాజ్యాంగంలో ఎన్నో కార్మిక చట్టాలను పొందుపరిచి కార్మికుల,ఉద్యోగుల ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి,ఆయన జయంతి వర్ధంతులకు కార్మికులు,ఉద్యోగులు ఆయనను స్మరించుకునేందుకు నగరపాలక సంస్థలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసే విధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ కోశాధికారి నాగిపోగు సుమన్,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్ద గొట్టిపాడు సాంఘీయ బహిష్కరణపై ఎఫ్ఐఆర్ నమోదు

**గుంటూరు విద్య, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** 2018లో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడు గ్రామంలోని దాదాపు 400మంది కుటుంబాలకు పైగా సాంఘీక బహిష్కరణకు గురయ్యారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసులు సంవత్సరాల తరబడి జాప్యం చేస్తుండడంతో బాధితులు రెండురోజులు క్రితం న్యాయమూర్తిని కలసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఎట్టకేలక ఎఫ్ఐఆర్ నమోదు చేశారని బుధవారం అంబేడ్కర్ భవన్‌లో పిటిషన్‌దారులు విలేఖరుల సమావేశంలో ఆ వివరాలు వెల్లడించారు. ప్రముఖ సామాజికవేత్త గొళ్ళమూడి రాజా సుందర్‌బాబు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందర్‌బాబు మాట్లాడుతూ 2018లో పెద్దగొట్టిపాడులోని షెడ్యూల్ కులాలాకు చెందిన 400కుటుంబాలు సాంఘీక



బహిష్కరణకు ఆధిపత్య కులాల దాడితో బహిష్కరణకు గురయ్యారన్నారు. ఈ నేపథ్యంలో అప్పటినుండి కేసు నిమిత్తం బాధితులు పోలీసు ఉన్నతాధికారులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలసి వినతిపత్రాలు అందించడం జరిగిందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం చోటు చేసుకోవడంతో బాధితుల్లోని కొందరు న్యాయమూర్తి ్తని కలసి పిటిషన్ అందజేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. దీంతో ప్రత్తిపాడు పోలీసులు స్పందించి క్రైమ్ నంబర్ 260, 7-12-2022తేదిన ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ఈ సందర్భంగా పిటిషన్ దారులు కొచ్చర్ల మార్తమ్మ,బూసి మౌనిక,కొచ్చర్ల శ్రావణి,నంబూరు రోజ్‌మేరీ,బూసి మరియమ్మ,తదితరులు న్యాయమూర్తులకు పోలీసులకు,అధికారులకు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కథ భాషకంటే ప్రాచీనమైంది

## --ప్రముఖ నాటక రచయిత మల్లెల శ్రీనివాసరావు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

కథ భాషకంటే ప్రాచీనమైందని ప్రముఖ నాటక రచయిత మల్లెల శ్రీనివాసరావు అన్నారు. కథ ఎప్పుడు పుట్టిందంటే ఎవరూ చెప్పలేరని,కానీ కథ మనిషితో పాటు పుట్టిందని చెప్పారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బిఈడి కళాశాల్లో ఏర్పాటుచేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో అభ్యుదయ సాహిత్యవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై బుధవారం సాయంత్రం "కథ చెప్పండి"అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అరసం జిల్లా కార్యవర్గ సభ్యులు,యువ న్యాయవాది బుల్లా రవిబాబు మల్లెల శ్రీనివాసరావు,అనిల్‌కుమార్‌లను వేదికపైకి ఆహ్వానించారు. శ్రీవేంకటేశ్వర బాలకుటీర్,యాస్మిక్ కిడ్ ్స స్కూల్,భాష్యం,సెంట్రల్ స్కూల్,తదితర స్కూళ్ళ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నెగండ్ల, పొడపాడు గ్రామాల్లో ఇదేం కర్మరా బాబు కార్యక్రమం

**పెదకూరపాడు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రం వైకాపా పాలనలో అధోగతి పాలవుతుందని తెదేపా మండల అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు పొడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో ఇదేం కర్మరా బాబు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమం, అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్లమూడి అప్పారావు మాట్లాడుతూ గతంలో తెదేపా



చేసిన అభివృద్ధి పనులను పేర్లు మార్చి తాము చేసుకుంటున్నామనే గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, సాగర్, మౌలాలి, భాష్యం ఆంజనేయులు, మొదుగుల చంద్రశేఖర్, గుండపనేని బాషా, నెల్లూరి మల్లికార్జునరావు, షేక్.మొదిన్‌బచ్చా, భావన, రాంబాబు, కోరంపల్లి వెంక ట్రామయ్య, కోరంపల్లి నరేంద్ర, కోరంపల్లి వెంకట్రావు, దండు శ్రీనివాసరావు, షేక్.నాగుల్‌మీరా, నెల్లూరి గోపి, షేక్.మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం

**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు చెల్లించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని పట్టణ బిజెపి అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక తాడువాయి రాములు భవన్‌లో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ 7వతేదీ వచ్చినా అనేక



ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పాలనపై పట్టు లేకపోవడం, కొత్త పరిశ్రమలు తీసుకురాకపోవడం, ఆదాయాన్ని పెంచుకునే పరిస్థితులు లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు. వెంటనే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కట్టా శంకరరావు, గంటా విజయభాస్కరరెడ్డి, గడ్డం శివశంకరరావు, చందోలు వెంకట మల్లికార్జునరావు, మందపాటి శ్రీనివాసరావు, నరుకుళ్ళపాటి గోవిందరావు, ఎద్దులదొడ్డి రమేష్, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## వైభవంగా అయోధ్యస్వామి ఆశ్రమంలో దత్త జయంతి వేడుకలు

**పెదకూరపాడు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో వేద పండితులు ఆధ్యాత్మిక గురువులు నుదురుపాటి హనుమంతరావు శర్మ ఆధ్వర్యంలో భక్తులచే ఉదయం గణపతి పూజతో ప్రారంభించి, దత్త జయంతి మార్గశిర పూర్ణిమ సందర్భం పురస్కరించుకొని 5 గంటలకు కాకడహారతితో



ప్రారంభమై భక్తులచే అయోధ్యస్వామికి పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ భక్తులచే అనఘ దేవి వ్రతం, వివిధ రకాల పూజలతో పాటు అయోధ్యస్వామికి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులచే దిగంబరా దిగంబరా అంటూ దత్తుని నామం నిర్వహించి గురు చరిత్ర పారాయణము నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు నుదురుపాడు హనుమంతరావు శర్మ మాట్లాడుతూ ఏ గ్రామంలో దత్త జయంతి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ గ్రామంలో పాడి పరిశ్రమ అష్టసిద్ధులు సిద్ధిస్తాయని ఆయన అన్నారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పూజలో పాల్గొని అయోధ్యస్వామి గురుదత్త స్వామి కృపకు పాత్రులయ్యారు.

## తెలుగుదేశంపార్టీతోనే బిసిలకు న్యాయం జరుగుతుంది

### : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా బిసిలు



ఉన్నారని తెలిపారు. అనేక కుల వృత్తులతో వారు కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పోరేషన్లు ఏర్పాటు చేసినా నిధులు కేటాయించలేదన్నారు. విదేశీ విద్యను కొనసాగించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలన్నారు. బిసి స్టడీ సర్కిల్స్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, గంగాధర్, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో 9వతేదీన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వేమూరి గోపి బుధవారం తెలియజేశారు. ఆరుద్రోత్సవం సందర్భంగా రాత్రి 12 గంటలకు జ్యోతి దర్శనం ఉంటుందన్నారు. అనంతరం త్రికోటేశ్వరస్వామికి మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం జరుగుతుందన్నారు. ఆవు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ జరుగుతుందన్నారు. యోగశాల నందు రుద్రహోమం జరుగుతుందన్నారు. మాల విరమణ చేయుచున్న స్వాములకు, భక్తులకు ప్రసాద వితరణ, అన్న సంతర్పణ దాతలు తాళ్ళ వెంకట కోటిరెడ్డి, ఎస్.కోటిరెడ్డి, అల్లు రమేష్ తదితరుల సహకారంతో జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆలయ ఈఓ వేమూరి గోపి తెలియజేశారు.

## బంగారు, వెండి వర్తకుల సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బంగారు, వెండి వర్తకుల సమస్యలు పరిష్కరించాలని, అదే విధంగా ఈ నెల 17, 18 తేదీలలో విజయవాడలో నిర్వహించే బిటుబి ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్‌ను విజయవంతం



చేయాలని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతపురంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యాపారులు, స్వర్ణకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపలవాయి విజయ్‌కుమార్‌తో పాటు శాంతిలాల్, శంకరరావు, అనీల్‌కుమార్, విశ్వనాధ్, రామకృష్ణారెడ్డి, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## 1000 మందికి అన్న, వస్త్రదానం

**విజయపురిసౌత్, డిసెంబరు 7 ప్రభాతవార్తః** స్థానిక విజయపురిసౌత్‌లోని శ్రీసాయి ప్రేమ మందిరంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. సినీ నటుడు కిరణ్ తన కుటుంబసభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు అనంతరం వెయ్యి మందికి అన్న, వస్త్రదానం చేశారు. వీరి సేవలను పలువురు కొనియాడారు. అలాగే మాచర్ల మండలంలోని ఎత్తిపోతలలో దత్త జయంతిని వైభవంగా నిర్వహించారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## రీ సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నకరికల్లు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని చీమలమర్రి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రౌండ్‌ట్రూథింగ్ చేయు విధానాన్ని పరిశీలించి రెవిన్యూ, సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా తహశీల్దార్ సురేష్‌ను రీ సర్వే పనులలో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, గ్రామ రెవిన్యూ అధికారి కొండపరెడ్డి రమణారెడ్డి, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



## క్రీడా దుస్తుల పంపిణీ

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** స్థానిక శ్రీరామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్‌లో బుధవారం హరిత ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ సౌజన్యంతో బాస్కెట్ బాల్ టీంకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు హాజరై దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ సింగ్ అధ్యక్షత వహించారు.



డి.ఈ.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.వి.అంజనీకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం పోరాటం

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఐ నాయకులు మారుతీవరప్రసాద్ బుధవారం డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం కడప ఉక్కు ఫ్యాక్టరీ పోరాట పాదయాత్ర గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాసా రాంబాబు, సుభాని, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ మాట్లాడారు. 2007లో అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారన్నారు. అప్పటి నుండి ఫ్యాక్టరీ ఏర్పాటుకు పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు. చంద్రబాబునాయుడు సైతం కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని తెలిపారన్నారు. ప్రతిపక్ష, అధికార పక్షాలు ఉక్కు ఫ్యాక్టరీ కొరకు కేంద్రంపై ఎటువంటి ఒత్తిడి తేవడం లేదన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పడితే లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏర్పడతాయని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.

## రియల్‌ఎస్టేట్ వెంచర్లను అరికట్టాలి

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రియల్‌ఎస్టేట్ వెంచర్లను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుమోలు లక్ష్మీశ్వరరెడ్డి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయం గిట్టుబాటు కాక ఎన్నో ఎకరాలు బీడుగా ఉంటున్నాయన్నారు. ఇటీవల కాలంలో పది శాతం పైగా సాగుభూమిని రియల్‌ఎస్టేట్ వెంచర్లుగా మార్చారని తెలిపారు. దీంతో రోజు రోజుకి సాగుభూమి తగ్గిపోతుందన్నారు. వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా పోతున్నాయన్నారు. నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ భూములను ప్లాట్‌లుగా మారుస్తున్నారని దీనిని అడ్డుకోవాలని లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

## లింగంగుంట్ల ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును పరిశీలించిన ఈఓపిఆర్‌డి

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును బుధవారం ఇఓపిఆర్‌డి కెవిఆర్ విజయ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వర్మీ కంపోస్ట్ వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. షెడ్డు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. మండలంలోని 18 గ్రామ పంచాయితీలలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ల దగ్గర వర్మీ కంపోస్ట్ తయారవుతుందన్నారు. ఇంటి వద్దనే తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఈఓపిఆర్‌డి విజయ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె.వి.ఎస్.ప్రసాద్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కెప్టెన్ రాజు ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాలు

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా డిసెంబర్ 7వతేదీన ఫ్లాగ్ డే గా నిర్ణయించడం జరిగిందన్నారు. దేశం



కోసం ప్రాణాలు అర్పించిన అమర సైనికుల కుటుంబాలకు ఆర్థిక, ఆరోగ్య, విద్య అవసరాలకు విరాళాలు అందించడమేనన్నారు. ప్రతి ఒక్కరి బాధ్యతగా సైనికుల త్యాగాలను గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలకు సామాజిక న్యాయం చేసిన ఘనత సిఎం జగన్‌దే

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసిలకు సామాజిక న్యాయం చేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో జరుగుతున్న జయహో బిసి సభకు నియోజకవర్గంలోని బిసి నాయకులతో కలిసి ఎమ్మెల్యే గోపిరెడ్డి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా గుంటూరు రోడ్డులో సభకు వెళ్ళే బస్సులు, కార్లకు పచ్చ జెండా ఊపి



ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావుపూలే ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. అట్టడుగు వర్గాలవారికి మేలు చేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. బిసిలు సామాజానికి వెన్నెముక వర్గాలని నమ్మి ఆచరిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వారికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. కులాల వారీగా 54 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి నామినేటెడ్ పోస్టులను, ఉన్నత పదవులను కేటాయించారని తెలిపారు. 86 వేల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా బిసిలకు ఇచ్చారన్నారు. సచివాలయ ఉద్యోగాల్లో 70 శాతం మంది బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. టిడిపి వలే రాజ్యసభ సీట్లను వైఎస్సార్‌సీపీ అమ్ముకోలేదన్నారు. 2024 ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి బిసిలు అండగా నిలవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ఇ.ఎం.స్వామి, ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ – శ్రీనివాసరావు, అచ్చి శివకోటి, మీరావలి, బోయిన సుబ్బారావు, మాడిశెట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 10న రాష్ట్రస్థాయి చిత్రకళా ప్రదర్శన

**వినుకొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** బెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్, కె.కె మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న స్థానిక నిర్మలా స్కూల్ నందు రాష్ట్ర స్థాయి మెగా చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు బి.వి నాగేశ్వరరావు



తెలిపారు. ఈ మేరకు నకరికల్లు మండలం కండ్లకుంట జెడి ్ప స్కూల్‌లో జరిగిన గోడపత్రుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు. చిత్రకళా ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతోత్సవాలు

**వినుకొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** మండలంలోని విఠంరాజుపల్లి గ్రామం వద్ద గల శాంతి ఆశ్రమ ట్రస్ట్ పూజ్యశ్రీ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు ఘనంగా బుధవారం జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మకె ౖన మల్లిఖార్జునరావు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## వైకాపాతోనే దళితుల అభివృద్ధి

**వినుకొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సాల్మన్ రాజు శిరీషను జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గుండాల స్వేనోమ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బేతం గాబ్రియల్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా దళితులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే



బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వం బలపరిచేందుకు నియోజకవర్గంలోని దళిత బహుజనులందరూ ఏకం కావాలన్నారు. పదవులతో తమను గుర్తించిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్, మాజీ డైరెక్టర్ పఠాన్ సైదావలి, 27వ వార్డు వైకాపా అధ్యక్షులు వి. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

**వినుకొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి రామకృష్ణ భారతీ రాణి దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా స్థానిక వెల్లటూరు రోడ్డులోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, కేక్ పంపిణీ చేశారు. ఆశ్రమానికి రైస్ బ్యాగ్, ఆవులకు పశుగ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి కృతజ్ఞతలు తెలిపారు.



## వైకాపా పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

**వినుకొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** మూడున్నరేళ్ళ వైకాపా పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీ కార్పొరేషన్ నిధులకు గండికొట్టిన వైకాపా జయహో బీసీ అంటూ ఆర్భాటం చేయడం వల్ల బీసీలకు ఒరిగిందేమీ లేదని తెదేపా నాయకులు మండిపడ్డారు. రాష్ట్ర తెదేపా పిలుపు మేరకు, జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన బీసీలకు



కార్యక్రమం ఆ పార్టీ నేతలు బుధవారం నిర్వహించారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది పి. సైదారావు, న్యాయవాదులు సిద్దయ్య, నాయకులు మీసాల మురళీకృష్ణయాదవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీంఖాన్ తదితరులు మాట్లాడారు. బడ్జెట్ కేటాయింపుల్లో, నామినేటెడ్ పదవుల్లో, కార్పొరేషన్ లోన్లు తదితర వాటిల్లో బీసీలకు అన్యాయం చేశారని ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీలపై ధౌర్జన్యాలు, దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పి.వి సురేష్‌బాబు, పెసల వెంకట నారాయణ, దూళ్ళ నాగార్జున, రామయ ్య, నంబుల గురునాథం, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో బిసి సభకు తరలిన వైకాపా నాయకులు

**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విజయవాడలో నిర్వహిస్తున్న జయహో బిసి సభకు సత్తెనపల్లి నియోజకవర్గం నుండి వేలాది మంది వైకాపా నాయకులు, కార్యకర్తలు బుధవారం తరలివెళ్ళారు. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వాహనాలలో తరలివెళ్ళారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ



ప్రభుత్వం బిసిలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని, వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తూ వారి అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. ఇది ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు జగనన్న ప్రభుత్వంపై అవాకులు చవాకులు పెడుతూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు, ఆరోపణలను బిసి సంఘాలు అందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## 80వ రోజుకు చేరుకున్న అన్న క్యాంటీన్ ఉచిత భోజనం

**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఉచిత భోజనం కార్యక్రమం బుధవారం 80వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయాలతో పేదవాడికి



పట్టెడన్నం పెట్టాలనే సహృదయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు.

## మంచినీటి కాలువ పక్కనే వ్యర్థాలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మంచినీటి కాలువ పక్కనే వ్యర్థాలను పడవేస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ అధికారుల అనాలోచిత చర్యలతోనే ఈ సమస్య తలెత్తిందన్నారు. వెంటనే కాలువ పక్కన ఉన్న వ్యర్థాలను తొలగించి ప్రజారోగ్యం దెబ్బతినకుండా ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యర్థాలను కాలువ పక్కన పడవేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, డిసెంబరు 7 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలోని అమ్మ అపార్టుమెంట్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజలో ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి నిర్వహించిన అభిషేకాల్లో పాల్గొని స్వయంగా అభిషేకం చేశారు. అలాగే బుధవారం జయహో బీసీ మహాసభకు నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నేతలు వందలాదిగా పలు వాహనాల్లో పారీ నేతలు తరలిరాగా తన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి జెండా ఊపి వాహనాలను ప్రారంభించి విజయవాడకు తరలివెళ్లారు.

## ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు



**గురజాల, డిసెంబరు 7 ప్రభాతవార్తః** పట్టణంలోని వికాస్ స్కూల్‌లో బుధవారం ఒకట్రెండు తరగతులు చదువుతున్న విద్యార్థులకు ట్రాన్స్‌మిషన్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటే ఫైలేరియా భారిన పడకుండా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రత్నాకర్, సబ్ యూనిట్ మలేరియా అధికారి షేక్ గౌస్, సూపర్‌వైజర్ అంకమరావు, ల్యాబ్ టెక్నీషియన్ హనుమంతురావు, మస్తాన్‌వలి, ధర్మేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీపీ దుర్మరణం



**మాచర్ల, డిసెంబరు 7 ప్రభాతవార్తః** లారీని ఓవర్‌టేక్ చేయబోయి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల మాజీ ఎంపీపీ సానికొమ్ము పుల్లారెడ్డి (70) మృతిచెందారు. అయ్యప్ప మాలదారులతో కలిసి ఈయన స్కార్పియో వాహనంలో శబరిమల పయనమయ్యారు. తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి వద్దకు వచ్చిన సమయంలో ముందుగా ఉన్న లారీని ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో వాహనం లారీని ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన పుల్లారెడి అక్కడికక్కడే మృతిచెందారు. కాగా వాహనంలో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తోపాటు ఐదుగురు అయ్యప్పస్వామి మాలదారులు ప్రాణాలతో బయటపడ్డారు.

## రెవెన్యూ అధికారుల సంఘం డివిజన్ కమిటి ఎన్నిక



**గురజాల, డిసెంబరు 7 ప్రభాతవార్తః** రెవెన్యూ అధికారుల సంఘం డివిజన్ కమిటి ఎన్నిక బుధవారం పట్టణంలోని ఎన్జీవోహోంలో జరిగింది. అధ్యక్షునిగా కడియాల రాజు, సెక్రటరీగా మామిళ్లపల్లి నరసింహారావు, కోశాధికారిగా సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కుక్కమూడి కోటయ్య, చాట్ల కాశయ్య, ప్రవీణ, జాయింట్ సెక్రటరీలుగా కృష్ణప్రసాద్, పోలే జానయ్య, వేల్పుల మాధవి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వంశీకృష్ణమోహన్‌రాజు, కొల్లి జగన్‌మోహన్, ఆరుమళ్ల నాగేశ్వరరావు వ్యవహరించారు.

## కౌలు రైతుల కార్డుల విషయంపై విచారణ

### రైతులను విచారించిన జిల్లా వ్యవసాయాదికారి మురళి, పులిచింతల డిప్యూటి కలెక్టర్ వసంతకుమార్

**కారంపూడి, డిసెంబరు 7 ప్రభాతవార్తః** కౌలు రైతుల కార్డుల విషయంపై జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి, డిప్యూటి కలెక్టర్ వసంతకుమార్ బుధవారం విచారించారు. మండలంలోని ఒప్పిచర్లలో కౌలు రైతు కార్డుల మంజూరులో అవినీతి జరిగిందని, రైతుల పొలాలను కొందరు వ్యక్తులు కౌలు రైతు కార్డులు సృష్టించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని గ్రామానికి చెందిన రైతులు స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ విచారించి నివేదిక అందించాలని విచారణ అధికారులుగా పులిచింతల డిప్యూటి కలెక్టర్ వసంతకుమార్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళిలను నియమించారు. ఒప్పిచర్ల గ్రామంలోని సచివాలయం-2లో అధికారులు రైతులను విచారించారు. తమ పొలాలను అడ్డుపెట్టుకొని కౌలు రైతు కార్డులను పొంది రైతు భరోసా ద్వారా నిదులు దుర్వినియోగం చేశారని విచారణలో తెలిపారు. రైతుల పొలాలను కూడా పరిశీలించారు.



**నివేదికను కలెక్టర్‌కు అందిస్తాం**

గ్రామంలోని రైతులను విచారించి, పొలాలను పరిశీలించామని పులిచింతల డిప్యూటి కలెక్టర్ వసంతకుమార్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి విలేకరులకు తెలిపారు. గ్రామానికి 93 కౌలు రైతు కార్డులు పంపిణీ చేయగా అందులో 58 మందికి మాత్రమే రైతు భరోసా కింద నగదు జమైందని తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు అందించనున్నట్లు చెప్పారు. ఈవిచారణలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, ఏవో బత్తుల యలమందారెడ్డి ఉన్నారు.

## కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



**బాపట్ల, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** విద్యార్థులో విద్యతో పాటు కళల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి జి.వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని ఎబిఎం హైస్కూల్‌లో బుధవారం జరిగిన బాపట్ల డివిజన్‌స్థాయి కళా ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటిని పూర్తిస్తాయిలో నెరవేర్చుకొనే విధంగా ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. సభలకు సమగ్రశిక్ష అసిస్టెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి.మోజెస్ అధ్యక్షత వహించారు. బాపట్ల మండల విద్యాశాఖాధికారి నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు కళోత్సవం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బోయపాలెం డైట్ లెక్చరర్ కె.అజయ్‌కుమార్, ఎబిఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు టి.సుమతి, న్యాయనిర్ణేతగా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమమే అంజుమన్ కమిటి ధ్యేయం



**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** పేద ముస్లింల సంక్షేమము, అభివృద్ధి, వారికి చేయూతనివ్వడమే ధ్యేయంగా అంజుమన్ కమిటి పనిచేస్తోందని ఆ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)అన్నారు. పట్టణంలోని అంజుమన్ కమిటి కార్యాలయం వద్ద బుధవారం నాలుగోవార్డుకు చెందిన కరీముల్లా కుమార్తె వివాహానికి రూ.10వేలు, షేక్ జరీనా కుమార్తె వివాహానికి రూ.10వేలు అంజుమన్ ఏ ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. షేక్ కరీముల్లా కుమార్తె వివాహానికి ఎంఎంయూత్ తరపునుంచి మరో రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మొల్లా నసరుద్దీన్, కరీముల్లా, మస్తాన్, రబ్బాని, పఠాన్ గఫూర్, మొహిద్దీన్, మహబూబ్ బాషా, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహాసభకు భారీగా తరలి వెళ్ళిన బీసీలు



**యడ్లపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** విజయవాడ పట్టణంలో నిర్వహించుతున్న జయహో బీసీ మహాసభకు మండలం నుండి బీసీలు భారీగా తరలి వెళ్ళారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన బస్సులను జిల్లా జిడిసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు విడదల గోపినాధ్ జెండావూపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వెనుక బడిన కులాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ముందుకు తీసుకెళుతున్నారని, గతంలో కంటే నేడు అన్నివిధాల అభివృద్ధి పథంలోకి వస్తున్నాయని అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బీసీ నాయకులు, బీసీ వార్డు మెంబర్లు భారీగా బస్సులలో తరలి మహాసభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**యడ్లపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** ఓటర్ నమోదుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఓటరు నమోదు ప్రాధాన్యత మరియు ఓటును వినియోగించటంలో విద్యార్థుల బాధ్యతను వివిధ రకాల ప్రాక్టికల్స్ ద్వారా ప్రత్తిపాడు మండల తహశీల్దార్ ఎమ్ఎల్ సంజీవకుమారి వివరించారు. బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సేవాసమితి మరియు ప్రత్తిపాడు మండల తహశీల్దార్ ఎమ్ఎల్ సంజీవకుమారి అధ్వర్యంలో ఓటర్ నమోదు శిబిరము నిర్వహించిన కార్యక్రమంలో అమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమాన్ని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. అర్హులైన విద్యార్థులందరూ తమ పేర్లను ఓటర్ హెల్ప్ లైన్ యాప్ మరియు ఫిజికల్ ఫామ్స్ ద్వారా నమోదు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మాణిక్యరావు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్‌విఎస్ ప్రసాదరావు, తుమ్మలపాలెం విఅర్‌వో కె శ్రీధర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎమ్ జయరావు, అధ్యాపకులు ఎమ్ పరమేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుల నుండి కానుకలు వసూళ్ళేనా? కనీసం ప్రసాదమైన పెట్టరా?

### --ముక్కోటి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఆర్కే

**మంగళగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల నుండి కేవలం కానుకలు స్వీకరించడమేనా కనీసం ప్రసాదం అయినాపెట్టరా అంటూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి దేవస్థానం అధికారులపై మండిపడ్డారు.బుధవారం నరసింహస్వామి వారి దేవాలయం ప్రాంగణంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ముక్కోటి ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి పాల్గొని ముక్కోటి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు .దేవస్థాన పరిసరాల్లో ధరల పట్టికను ప్లెక్సీల రూపంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.నిబంధనలకు విరుద్దంగా పానకం,పూజా ద్రవ్యాలపై అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలుతీసుకోవడంలో వెనకాడ బోనని స్పష్టంచేశారు.రాష్ట్రం నలుమూలలనుండి భారీగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే తన కార్యాలయం నుండి ముక్కోటి ఏకాదశి నాడు ఎటువంటి ప్రత్యేక పాసులు జారీ చేయడం లేదని తెలిపారు.దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు ఎగువ సన్నిధి పానకాలస్వామి ఆలయంలో పానకం తయారీని ఏరోజుకు ఆరోజు నాణ్యత పరిశీలన చేయాలని స్పష్టంచేశారు.అలాగే ముక్కోటి ఏర్పాట్ల మేరకు ఎంటిఎంసి కార్యాలయం నుండి నోడల్ అధికారిని నియమించాలని కమిషనర్ శారదాదేవిని కోరారు.ముక్కోటి ఏర్పాట్లపై కానీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే ఉంటానని భక్తులకు ఎక్కడైనా అసౌకర్యం కలిగితే అధికారులపై తప్పక చర్యలు ఉంటాయని చెప్పారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని అలాగే వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆర్కే అధికారులకు సూచించారు.సుదూర ప్రాంతాలనుండి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు కనీసం ప్రసాదం ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అందించాలని అన్నారు.అనంతరం ముక్కోటి ఉత్సవాల గోడపత్రికలను ఎమ్మెల్యే ఆర్కే ఆహ్వానాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి,తహసీల్ధార్ రామ్‌ప్రసాద్ వివిధ విభాగాలకు చెందిన ముఖ్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టిగా కృషి చేసి గ్రామాభివృద్ధి చేయాలి



**కొల్లిపర,డిసెంబరు 7 ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు,అధికారులు సమిష్టిగా కృషి చేసి గ్రామాభివృద్ధి చేయాలని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని.ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చూడాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘం సీనరేజి నిధులు సుమారు రూ.2 కోట్లను అభివృద్ధి పనులకు మంజూరు చేయటం జరిగిందన్నారు.2022=23 సవరించిన అంఛనా బడ్జెట్ రూ.11 కోట్ల 75 లక్షల 35 వేలు,2023=24 అంచనా బడ్జెట్ రూ.11 కోట్ల 78 లక్షల 36 వేలను సర్వసభ్య సమావేశంలో ఆమోదించటం జరిగిందన్నారు.ఏడిఏ వెంకట్రావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ధాన్యం అమ్మిన రైతులకు దాని తాలూక నగదును 15 రైతుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు చెప్పారు.ఎరువులకు కూడా ఏ విధమైన కొరత లేదన్నారు.సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి,వివిధ శాఖాధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమాజంలో బాలికల పట్ల వివిక్షత తగదు



**కొల్లిపర,డిసెంబరు 7 ప్రభాతవార్త:** సమాజంలో బాలికల పట్ల వివిక్షత తగదని మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత అన్నారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగి,అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు లింగ వివక్షతపై గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజం మన అందరి బాధ్యత అన్నారు.డిఆర్‌డిఏ ఏపిఎం ప్రియదర్శిని మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షత,అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఆడ,మగ పిల్లలను తల్లిదండ్రులు సమానంగా చూడాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

**కొల్లిపర,డిసెంబరు 7 ప్రభాతవార్త:** కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్‌స్టేషనులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వల్లభాపురంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నున్న 3 వేల 290 రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు చనమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## 12నుంచి రత్నాకర్ దర్శకత్వంలో వీడియో ఆల్బమ్ షూటింగ్ ప్రారంభం



**తెనాలి, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** దర్శకుడు రత్నాకర్ కనపర్తి దర్శకత్వం లో నా వాలతో అనే క్రిస్మస్ ప్రత్యేక వీడియో ఆల్బమ్ షూటింగ్ ఈనెల 12నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆల్బమ్ నిర్మాణ సంస్థ కానుంది. ఈ సందర్భంగా ఆల్బమ్ నిర్మాణ సంస్థ జోవెన్ ఫిల్మ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక సరళనగర్‌లో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. నా నావలో ఆల్బలం సంబంధించిన ప్రచార పోస్టర్స్‌ను అమిరినేని వెంకట ప్రసాద్ ఆవిష్కరించారు. దర్శకుడు రత్నాకర్ మాట్లాడుతూ గతంలో జెవోన్ బ్యానర్‌లో నీల కోటేశ్వరరావు నిర్మాతగా హృదయతార వీడియో ఆల్బలంను రూపొందించామని, రానున్న క్రిస్మస్ సందర్భంగా మరో ఆల్బమ్ నా నావలో అనే పేరుతో రూపొందిస్తున్నామన్నారు. ప్రొఫెసర్ సుధాకర్ రచించిన పాటకు శ్రీపతి రాముడు సంగీత దర్శత్వం వహించగా ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ గానం చేశారన్నారు. ఇందులో మాస్టర్ జోయల్ సుధాకర్‌తో పాటు స్థానిక కళా కారులతో షూటింగ్ జరుగుతుందన్నారు. అమ్మ సుధీర్ గోగినేని, కొండ్రు కిరణ్లఉ నృత్య దర్శకత్వం వహిస్తున్నారని చెప్పారు. చీరాల, నిజాంపట్నం సముద్ర తీరంలో షూటింగ్ ఈనెల 12నుంచి జరుగుతుందన్నారు. సమావేశంలో డిఓపిలు కొమరాబత్తుని నాగరాజు, దేవరపల్లి మధు, ప్రొడక్షన్ ఇన్‌చార్జి మధుకర్, లైన్ ప్రొడ్యూసర్ మునిపల్లి శ్రీకాంత్, కో డైరెక్టర్ ఎస్ఎస్‌వి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖర్ల సేవలు అభినందనీయం



**తెనాలి, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** సమాజంలో విలేఖర్ల సేవలు అభినందనీయమని ప్రవాసాంధ్రుడు అమిరినేని ప్రసాద్ అన్నారు. స్థానిక జెఎంజె కళాశాల వద్ద గల ఆయన నివాసంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వెంకట్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ సమాజాన్ని చైతన్య వంతం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమానికి శ్రద్ద తీసుకోవాలన్నారు. ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రవికుమార్ మాట్లాడుతూ ఫెడరేషన్ సభ్యులకు ఇటీవల పోస్టల్ ఇన్సూరెన్స్ కలిపించినట్లు అందుకు ఆర్థిక సహకారం తన వంతుగా సహకరించిన వెంకట్ ప్రసాద్ అభినందనీయులన్నారు. వెంకట్ ప్రసాద్‌ను ఫెడరేషన్ నాయకులు అంబటి శ్యామ్‌సాగర్, పి.పున్నయ్య,డి.కోటేశ్వరరావు, జి.ప్రభాకర్, ప్రకాశరావు, జహీర్‌లు శాలువా, సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, ప్రేమ్‌కుమార్, శేఖర్, శ్యామ్యూల్, నాగరాజు, సాంబశివరావు, భూషణం, సుబ్బారావు, ఎం.శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుమొలకల శ్రీనివాస్‌కు సత్కారం



**తెనాలి, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** శకపురుషుడు నందమూరి తారక రామారావు జయంతి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రంగస్థల కళాకారులు శ్రీనివాస్‌కు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు, జ్ఞాపికలతో ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వి.శివశంకర్, షేక్ మౌలాలి, అమర్నాథ్, రియాజ్, బి.మహేంద్రకుమార్, పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ అఇయనాల మల్లేశ్వరరావు, జగన్, ఎం.రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, పి.ప్రసాద్, ఎం.శ్రావణ్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఆలపాటి జనజాగృతి



**తెనాలి, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** పట్టణంలోని 18వ వార్డులో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డుల ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు, దోపిడీపై పెరిగిన నిత్యావసర సరుకులు ధరలు గురించి తెలియజేస్తూ ఈ రాష్ట్రంలో మనల్ని బాధించే అంశాలపై డిక్లరేషన్ పూర్తి చేయించారు. కార్యక్రమంలో 18వ వార్డు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, తెనాలి నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 37వ వార్డులో ఎమ్మెల్యే శివకుమార్ గడపగడపకు మన ప్రభుత్వం



**తెనాలి, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని 37వ వార్డులో రెండవ రోజు తెనాలి నియోజకవర్గం శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ ఖాలేదా నసీమ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సంబంధిత అధికారులతో కలసి గడప గడపకు వెళ్ళి వారికి ఈ ప్రభుత్వంలో గత మూడు సంవత్సరాల నుంచి అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను, వారు వారి కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని సవివరంగా వివరించారు. గత ప్రభుత్వంలో అధికారం కోసం పథకాలు ప్రవేశపెట్టి వారిటిని తుంగలో తొక్కారని, కానీ జగనన్న ఇచ్చిన మాట కోసం ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కొని ఈ పథకాలను అమలు పరిచారని తెలిపారు. కరోనా మహమ్మారి, గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన, అపులు, ప్రకృతి భీభత్సాన్ని సైతం తట్టుకొని ప్రజలకు మేలు చేస్తున్న జగన్ ఉన్న మంచి మనసు దూరదృష్టి మరెవ్వరికీ లేదని కితాబిచ్చారు.

## 9న కాంగ్రెస్ పార్టీ నాయకుడు గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారం



**తెనాలి, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** ఈనెల 9వ తేదిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి చీఫ్‌గా నియమించబడిన గిడుదు రుద్రరాజు విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద వేదిక కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు చందు సాంబశివుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నాగసూర్యశశిధర్, కోపల్లె బుల్లియ్య, సిద్దుల రామకృష్ణ, పెనుగొండ శివకుమార్, షేక్ మాబాబు, వై.శంకరరావు, పి.శివన్నారాయణ, ఆర్.యలమంద, పి.స్టీవెన్‌బాబు, కె.కోటేశ్వరరావు, సత్యనారాయణ, బి.శ్రీను, ఎస్.సుబ్బారావు, కె.వీరాస్వామి, ఎన్.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి వెళ్ళే రోడ్డులో ముళ్ళ కంచి తొలగింపు

**వేమూరు, డిసెంబర్ 7, ప్రభాత వార్త :** ప్రభుత్వం పేదలకు అందించిన జగనన్న నివేశనా స్థలాలకు వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ కంచ పెరిగి ఉండటంతో కాలనీలోకి వెళ్ళేందుకు ఇబ్బందికరంగా ఉండటంతో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ కంచి తొలగించేందుకు పంచాయితీ అధికారులు చర్యలు తీసుకున్నారు. గత సోమవారం జగనన్న లేఔట్లన పరిశీలించిన హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సూచనల మేరకు పంచాయితీ అధికారులు ముళ్ళకంచి తొలగించేందుకు సత్వరం చర్యలు తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి చేబ్రోలు నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరళ, పంచాయితీ సిబ్బంది ముళ్ళకంచ తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు.

